391) శుద్ధవసంతం

ప॥ అందు కేసుమీ్మ నే జేసేఆచారాలు దైవమా। నిందవాయ నామనసు నీపై నిలుపవే॥

చ॥ బట్టబయట దోలితేను బందె మేయు బసురము। పట్టి మేపితేను తనపనులు సేయు।
ఇట్టె వదిలితేను యెందైనా బారు మనసు। కట్టుక నేమస్తుడై తే కైవసమై యుండును॥

చ॥ బడి దప్పితే బంట్లు పరదేసు లౌదురు। యెడయక కూడుకొంటే హితు లౌదురు।
విడిచితే నిటులానే కడకు బారు మనసు। వొడలిలో నణచితే వొద్దికై వుండును॥

చ॥ చే వదలితే పెంచినచిలుకైనా మేడ లెక్కు। రావించి గూట బెట్టితే రామాయనును।
భావించకుండితే యిట్టె పారు నెందైన మనసు। శ్రీవేంకటేశు గొల్చితే చేత జిక్కి వుండును॥